ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
శనివారం 29, మార్చి 2025 16 పేజీలు



6వ పేజీలో...

## మత సామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకుందాం

- ఎమ్మెల్యే కూనంనేని, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు

## అవకాశ, వలసవాదులతో.. బీఆర్ఎస్

# బలహీనం

### పాతికేళ్ల ప్రస్థానం.. పట్టుచిక్కని పార్టీ

### కార్యకర్తల్లో ఉద్యమనేత కేసీఆర్‌పై గుర్రు

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకమైన పాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విచిత్ర పరిస్థితి ఎదుర్కొంటుంది. పాతికేళ్ల ప్రస్థానంలో పార్టీ పేరుతో దండుకొని జేబులు నింపుకొని ప్రజలకు దూరమైన నేతలే కనిపిస్తున్నారు.పార్టీ ప్రస్థానం పాతికేళ్లు ముగించుకొని రజతోత్సవాలకు సిద్ధమైంది. వచ్చే నెల 27న వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించి ఆ పార్టీ సత్తా చాటాలని పయనిస్తుంది. కానీ ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఆ పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది. పార్టీని నడిపించే నాయకులే కానరాక కార్యకర్తలు కకావికులైపోతున్నారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:






2001 ఏప్రిల్ 27న స్థాపించబడిన బీఆర్ఎస్ పార్టీ 2022లో అక్టోబర్ 5న బీఆర్ఎస్‌గా అవతరించింది. 2001 నుంచి కూడా ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువుగా నిలిచింది. తెలంగాణ ఉద్యమం బలహీనంగా ఉందని భావించిన ఆనాటి ప్రభుత్వం ఆపార్టీ అధినేత కేసీఆర్ సిద్దిపేటలో ఆమరణ నిరహారదీక్ష చేసేందుకు కరీంనగర్ నుంచి సిద్దిపేటకు బయలుదేరి వెళుతుండగా ఆయనను ఖమ్మంకు తరలించి జైలుకు పంపారు. జిల్లాలో ఉన్న ప్రజాస్వామిక వాదులు, ఉద్యమకారులు ఏకమై ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంగా ఉద్యమం కొనసాగింది. బొగ్గుగని కార్మికులు గర్జించగా, ఆదీవాసీలు విల్లంబులు పట్టారు. మైదాన ప్రాంత గిరిజనులు పిడికిళ్లు బిగించారు. యావత్తు ఖమ్మం జిల్లా అగ్నిగుండమై ఉద్యమాన్ని ఉప్పెనలా లేపింది.తదనంతరం 2014లో జరిగిన ఆసెంబ్లీ ఎన్నికల్లో ఆపార్టీ

2లో..

## భానుడి.. భగభగ



వేసవి కాలం సమీపించడంతో భానుడు భగ.. భగమంటున్నాడు... వేసవికాలం ప్రారంభంలోనే ఎండలు దంచికొట్టడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో ప్రజలు బయటికి రావాలంటేనే ఇబ్బంది పడుతున్నారు. మార్చి నెలలోనే వేసవి తీవ్రత అధికంగా ఉండటంతో ఇక రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉండనుందని ప్రజలు భయపడుతున్నారు.

కొత్తగూడెం, ప్రభాతవార్త:

- రోజురోజుకూ పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు
- 40 డిగ్రీలకు చేరిన ఎండలు
- అల్లాడిపోతున్న ప్రజలు
- శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ



ఎండ వేడిని తట్టుకోలేక శీతలపానియాలు తాగుతున్న దృశ్యం



నిర్మానుష్యంగా ఉన్న ప్రధాన రహదారి

8వ పేజీలో...



9వ పేజీలో...

## ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేసే విధంగా చర్యలు

### రైతులకు ప్రత్యామ్నాయంగా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషించాలి

### ప్యాక్స్ సభ్యత్వం యాక్టివ్‌గా ఉండేలా చర్యలు

### జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించిన కలెక్టర్

**ఖమ్మం, మార్చి 28, ప్రభాతవార్త :** ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఆశించిన రీతిలో

# షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇంటిలో అగ్నిప్రమాదం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :





భద్రాచలం పట్టణంలో షాట్ సర్క్యూట్ కారణంగా ఒక ఇంటిలో మంటలు చెలరేగిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... అశోక్‌నగర్ కాలనీలోని పీ.రాజేష్ అనే వ్యక్తి నివాసం ఉంటున్న ఇంట్లో అకస్మాత్తుగా షాట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో విషయం తెలుసుకున్న స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జీ.శ్రీనివాస్, లీడింగ్ ఫైర్‌మెన్ బీ.కోదండ రామిరెడ్డిలు సకాలంలో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో సుమారు రూ.3లక్షల ఆస్తి అగ్నికి ఆహుతి అవ్వగా, ఫైర్ స్టేషన్ సిబ్బంది రూ.20లక్షల ఆస్తినష్టం వాటిల్లికుండా కాపాడారు. కాగా అగ్నిప్రమాదం సంబవించినప్పుడు ఇంట్లో మనుషులు కానీ, మూగజీవాలు కానీ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

# రేషన్ దొంగలు పట్టివేత...

**- కేసు చేధించిన కల్లూరు పోలీస్‌లు**

**- అభినందించిన ఏసీపీ...**

కల్లూరు, మార్చి28, ప్రభాతవార్త:





ఈ నెల 16వ తేదీన మండల పరిధిలోని చిన్న కోరుకొండి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు చౌక దుకాణం నుండి 180 బస్తాల రేషన్ బియ్యాన్ని దొంగలించడం జరిగింది .రేషన్ బియ్యం డీలర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీస్ లు రేషన్ దొంగలను పట్టుకుని బియ్యాన్ని రికవరీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం కల్లూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ రఘు మాట్లాడుతూ వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన ఓర్సు హనుమంతరావు, ఓర్సు కృష్ణ, ఓర్సు దొర అను వ్యక్తులు సులభ పద్ధతిలో డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని కొంటూ, వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో మార్చి 16న చిన్న కోరుకొండి గ్రామం చౌక దుకాణం నందు రేషన్ బియ్యాన్ని భద్రపరచడాన్ని గమనించి, రాత్రికి రాత్రే 180 బస్తాలు రేషన్ బియ్యాన్ని దొంగలించారు. దాచాపురం గ్రామానికి చెందిన ఉదయ్, చందు, గరిడేపల్లి జగదీష్ లను కూలికి మాట్లాడుకుని జగదీష్ వ్యాన్ తో పాటు, ఇంకొక వాహనం అశోక్ లేలాండ్ వ్యాన్ ద్వారా తరలించారు. గతంలో తమకు అక్రమ బియ్యాలకు మద్దతుగా ఉన్న ఎన్టీఆర్ జిల్లా నెమలి గ్రామానికి చెందిన కూరాకుల మురళి ఇంటి వద్ద 110 బస్తాలను, గంపలగూడెం మండలం వినగడప గ్రామ శివారు కోళ్ల ఫారం యజమాని కాంతా రెడ్డికి 30 క్వింటాలను 50 వేల రూపాయలకు విక్రయించారు. వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన నర్సింహారావు అనే వ్యాపారికి 35 క్వింటాళ్ల బియ్యాన్ని 60 వేల విక్రయించినట్లు ఒప్పుకున్నారు. ఈ విషయాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు సిఐ ముత్తు లింగయ్య, ఎస్సై డి. హరిత, పోలీసు సిబ్బంది శుక్రవారం నెమలి గ్రామంలోని కూరాకుల మురళి ఇంటి వద్ద అమ్మేందుకు సిద్ధంగా ఉన్న బియ్యాన్ని స్వాధీన పరచుకోవడం జరిగింది. అక్కడే ఉన్న ఓర్సు హనుమంతు, గరిడేపల్లి జగదీష్, సాయి, నల్లబోతుల ఉదయ్, కూరాకుల మురళిలను అరెస్టు చేయడం జరిగింది. వారు వ్యసనాలకు ఖర్చుపెట్టి , మిగిలిన 30 వేల రూపాయలు, 35 క్వింటాల రేషన్ బియ్యం, ఒక అశోక లేలాండ్ వాహనం, 110 ఖాళీ గోనె సంచులను జప్తు చేయడం జరిగింది. పరారీలో ఉన్న ఓర్సు దొర, చందు, కాంతారెడ్డి, నరసింహారావు ల కోసం ప్రత్యేక బృందంతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ ముత్తు లింగయ్య, ఎస్సై హరిత, పోలీస్ సిబ్బంది ని సీపీ అభినందిచినట్టు ఏసీబీ రఘు తెలిపారు. కేసును చేధించిన పోలీస్ సిబ్బందికి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమం గురించి ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటై, నేరాలు చేసే వారిని ఉపేక్షించేది లేదని, గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీస్ వారికి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.

# రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖీ చర్చా కార్యక్రమం

ములకలపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:




మండల కేంద్రం ములకలపల్లి రైతువేదికలో శుక్రవారం రైతులతో శాస్త్రవేత్తల ముఖాముకీ చర్చా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషివిజ్ఞాన కేంద్రం జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ రైతులు సంఘాలుగా, ఉత్పత్తి దారుల సంఘాలుగా ఏర్పడి వ్యవసాయ ఉత్పత్తులకు విలువలు జోడించి తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించాలని రైతులను కోరారు. అదే విధంగా అశ్వారావుపేట డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రవికుమార్ మాట్లాడుతూ డివిజన్‌లో ఉన్న వ్యవసాయ స్థితిగతులను వివరిస్తూ వనరులను పరిమితంగా ఉపయోగించుకుంటూ తోట పంటలు, కూరగాయ పంటల సాగులో లాభాలు పొందవచ్చని అన్నారు. నేలలకు అనువైన రకాలు, వివిధ పంటల వైవిద్యీకరణ దిశగా అడుగులు వేయాలని కోరారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి అరుణ్‌బాబు మాట్లాడుతూ ప్రభుత ్వం చేపడుతున్న వివిధ వ్యవసాయ సంక్షేమ పథకాలు, నీటి గుంటలు, మునగ సాగు ప్రాధాన్యత గురించి వివరించారు. ఇదే క్రమంలో రైతులు, ఉత్పత్తి దారులకు సంబంధించిన పలు సందేహాలను శాస్త్రవేత్తలు, అధికారులు నివృత్తి చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నవీన్ కుమార్, కెవికె, శివ, దమ్మపేట ఎట చంద్రశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు మనోహర్, రమేష్, రాహుల్, రజనీకాంత్, రైతు సంఘాల అధ్యక్షులు శ్రీకృష్ణ, సోయం కృష్ణ, పసుపులేటి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# తాటిచెట్టుపడి చిన్నారి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని కోయనర్సాపురం గ్రామంలో శుక్రవారం తాటిచెట్టు పడి ఓ చిన్నారి మృతిచెందిన సంఘటన జరిగింది. వివరాలలోకి వెళితే... కోయనర్సాపురం గ్రామానికి చెందిన సోంది ప్రసన్నశ్రీ (3) అనే చిన్నారి తాటిచెట్టు మీద పడగా మృతిచెందింది. మృతురాలి తల్లి సుమలత తమ ఇంటిపక్కన తాటిచెట్టుకు నిప్పుపెట్టి ఇంట్లో పనిచేస్తుండగా ఆ పిల్లలు ముగ్గురు కాలుతున్న తాటిచెట్టును చూస్తుండగా అకస్మాత్తుగా తాటిచెట్టు కిందపడే క్రమంలో ప్రసన్నశ్రీకు తగిలింది. దీంతో అపస్మారక స్థితిలో ఉన్న ఆ చిన్నారిని 108 ద్వారా భద్రాచలం తరలించారు. అప్పటికే ప్రసన్నశ్రీ మృతిచెందిందని వైద్యులు తెలిపారు. చిన్నారి మృతితో ఆ గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలి...

**- అధికారులకు వినతి పత్రాన్ని అందజేసిన సీఐటీయూ నాయకులు**

కొత్తగూడెం టౌన్, మార్చి 28 – ప్రభాతవార్త:

సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ప్రతినెల 7వ తేదీ లోపు ఇవ్వాల్సిన జీతాలు ఇవ్వకుండా ప్రతినెల 20వ తారీకు పైనే ఆలస్యంగా చేస్తూ జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కార్మికుల ఇవ్వాల్సినటువంటి బూట్లు హెల్మెట్ డ్రెస్సులు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని సివిల్ డిప్యూటీ సీఎం రాజశేఖర్‌కి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సురమైలయ భూక్య రమేష్ మాట్లాడుతూ... ప్రతినెల ఏడో తారీఖు నివాసం జీతాలు ఇవ్వకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు కార్మికులకు కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వవలసిన బూట్లు డ్రెస్సులు హెల్మెట్లు ఇతర పనిముట్లు సకాలంలో ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తూ కాంటాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వారన్నారు గతంలో సింగరేణి అధికారులకు ఉన్నతాధికారులకి సిఐటి ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇచ్చి ఉన్నామని అయినప్పటికీ ఎటువంటి పట్టింపు లేకుండా ఉండడం వల్ల ఇలా నిర్లక్ష్యపు పద్ధతులు పునరావృతం అవుతూనే ఉన్నాయని వారన్నారు ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి నెల 7వ తారీకు లోపు జీతాలు వచ్చేలా వారికి సంబంధించినటువంటి పనిముట్లు అన్ని అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు సక్రమ్ స్వామి శంకర్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# కొత్తగూడెం లోని వికేఓసిని పూర్తిగా సింగరేణి కార్మికులతోనే నడపాలి

**- టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ**

**కొత్తగూడెం టౌన్, మార్చి 28 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియాలో నూతనంగా ప్రారంభం కానున్న వి.కే.ఓ.సీ

ని ప్రైవేటు వ్యక్తులకు కాకుండా గతంలో జికేఓసి ని నడిపించన విధంగా వీతీ మరియు కోల్ పూర్తిగా మన సింగరేణి ఉద్యోగులతో తీసి నడిపించాలని జికేఓసి మేనేజర్ మురళికి వినతి పత్రం ఇచ్చి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కి కార్మికుల వినతిని పంపవలసిందిగా కోరడం జరిగింది. టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ మాట్లాడుతూ... గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన ఉంటూ కార్మికుల అనేక హక్కులు తీసుకురావడం జరిగిందని అన్నారు. గెలిచిన యూనియన్లు సింగరేణిలో గెలిచిన నాటినుండి కార్మికులకు ఏ ఒక్క హక్కు తీసుకురాలేదు కార్మికులకు ఇచ్చిన హామీలు పట్టించుకోవడమే మరిచారని ఇప్పటికైనా అన్ని యూనియన్ కలుపుకొని అయినా వికే ఓసి ని సింగరేణి కార్మికులతో నడిపే విధంగా ఎండి గారిని, ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య సెంట్రల్ కమిటీ మెంబెర్స్ కాగితపు విజయకుమార్, బొరింగ్ శంకర్, బ్రాంచ్ సెక్రెటరీ రాజ్ కుమార్, పివికే 5 ఫిట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు టీబీజీకేస్ నాయకులు, జికేఓసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఒకే దేశం... ఒకే ఎన్నిక...

**- బీజేపీ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీధర్ యాదవ్**

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 28 – ప్రభాతవార్త:**

ఒకే దేశం...ఒకే ఎన్నిక అని బీజేపీ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీధర్ యాదవ్ అన్నారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లిలో బీజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అధ్యకతన ఒకే దేశం.. ఒకే ఎన్నిక బీజేపీ దృక్కోణంపై లక్ష్మీదేవిపల్లి శ్రీనగర్‌లో కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ... దేశంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్ర, ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే ఉండటం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఆర్థికంగా కూడా చాల భారం కలుగుతుందని, రాజకీయంగా కూడా అనిశ్చితి ఏర్పడు తుందన్నారు. అందుకే నరేంద్ర మోది దూర దృష్టితో జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఛైర్మెన్ గా, హోమ్ మంత్రి అమిత్ షా, గులాం నబీ ఆజాద్, కశ్యప్ ఇలా అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేయటం జరిగిందని అన్నారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకే సారి రాష్ట్ర, కేంద్ర



ఎన్నికలు నిర్వహించి మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తర్వాత నాలుగున్నర సంవత్సరాల పాటు ఎన్నికలు లేకుండా కేవలం పాలన పై దృష్టి కేంద్రీకరించవచ్చు అని పేర్కొన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేసి ప్రజల్లో అభద్రతా భావాన్ని పెంపొందించాలని చూస్తున్నాయన్నారు. కావున ఈ అంశంపై బీజేపీ దృక్కోణాన్ని జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కార్యశాలలు నిర్వహించి కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు. బాడిషా శివాజీ. కవిత. అరుణ. వినోద్ కుమార్. రాజేష్. కళ. శివకృష్ణ. సాయికుమార్. మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో ఆరోగ్య సభలు విజయవంతం

**కొత్తగూడెం టౌన్, మార్చి 28 – ప్రభాతవార్త:**



ప్రకృతి ఆశ్రమ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్వహించిన ఆరోగ్య మహాసభలు అందరు సహకారంతో విజయవంతం అయ్యాయని నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం రాత్రి బస్టాండ్ సమీపంలో ఆశ్రమ సర్వసభ్య సమావేశం జరిగింది. సభలనువిజయవంతం చేసినందుకు ప్రకృతి ప్రేమికులకు, పర్యావరణ పరిరక్షకులకు, ఆరోగ్యాభిలాషులకు అభినందనలు తెలియజేశారు. ప్రత్యేకించి మీడియా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రకృతి ఆరోగ్యం పైన పర్యావరణ పరిరక్షణ పైన కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందించిన స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహాసభలో విజయవంతం ఆర్థికంగా హార్దికంగా సహాయ సహకారాలు ప్రత్యక్షంగా పరోక్షంగా అందించిన వారందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం యొక్క సలహాదారు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకటపల్లి ఆయన అనుమానంగా సత్కరించి సన్మానించారు. సింగరేణి రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య డాక్టర్ బి కృష్ణయ్య సింగరేణి ఏజీఎం గోనే శ్రీకాంత్ మంకీ బాత్ మొక్కల రాజశేఖర్ కోఆర్డినేటర్ సుగుణ రావు బంగారు శంకర్ దయానంద సాగర్ తుంపూడి శివ రగణబాబులు పాల్గొన్నారు.

# స్థానికులకి అవకాశం కల్పించాలంటూ అంగన్వాడీ కేంద్రానికి తాళం

**జూలూరుపాడు, మార్చి 28 – ప్రభాతవార్త:**



జూలూరుపాడు 2 అంగన్వాడీ మినీ సెంటర్లో ఆయాగా స్థానికులకు అవకాశం కల్పించాలంటూ శుక్రవారం కోయ కాలనికి చెందిన పలువురు మహిళలు అంగన్వాడీ కేంద్రం గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు స్థానికులకే అవకాశం కల్పించాలంటూ నినాదాలు చేశారు సెక్టార్ మీటింగ్ నిర్వహించేందుకు అక్కడికి వచ్చిన సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్లు గేటుకు తాళం వేసి ఉండటంతో ప్రత్యామ్నాయంగా చెట్టు కింద మీటింగ్ ను నిర్వహించారు అధికారులు విచారించి ఆయాగా స్థానికులకు అవకాశం కల్పించాలని మహిళలు కోరారు.

# జూలూరుపాడు ఉప మార్కెట్‌ను శాశ్వత మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి

**జూలూరుపాడు, మార్చి 28 – ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని పత్తి ఉపమార్కెటను శాశ్వత మార్కెట్ గా ఏర్పాటు చేసి తక్షణమే అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ ఆఫీసు పర్సనల్ సెక్రెటరీ, ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధర్మ, ఎల్ హెచ్ పి ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్ గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోతు మధు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి లకావత నాగేశ్వరావు నాయక్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూలూరుపాడు లో గత కొన్ని సంవత్సరాల నుండి ఉప మార్కెట్ ఏర్పాటు చేసి పత్తి పంట అమ్మకాలు కొనుగోలు జరుగుతూ ఉంది ఈ మార్కెట్ పరిధిలో అనేకమంది నిరుద్యోగులు కూలీలకు ఉపాధి అవకాశాలు లభించాయి హమాలీలు వారి జీవన విధానం కొనసాగుతుంది . ఈ కార్యక్రమంలో రైతులు హమాలీ కార్మికులు ప్రజాసంఘాల నాయకులు భూక్య శివ జై నరసింహా రావుబీ. ఈరు భూక్య రవి శంకర్ బద్రు రాములు గతం బాబురావు పప్పుల జాను పోతురాజు బోడయ్య ఇల్లంగి సుందర్రావు మంద నరసింహారావు కాకటి ప్రతాప్ వలమల చందర్రావు గతం భాస్కర్ బోరం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల నిరసన దీక్షకు పలువురి సంఘీభావం

**కొత్తగూడెం టౌన్, మార్చి 28 – ప్రభాతవార్త:**

ఇళ్ల స్థలాల కోసం కొత్తగూడెంలోని జర్నలిస్టులు చేస్తున్న పోరాటానికి, ఛాంబర్ ఆఫ్ కామర్స్, బార్ అసోసియేషన్, బీసీ సంఘం నాయకులతోపాటు అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు సీనియర్ జర్నలిస్ట్ జల్లారపు రమేష్ గారు సైతం మద్దతు తెలిపి తెలియచేశారు.. జర్నలిస్టులు గత 9 రోజుల నుంచి ఇళ్ల స్థలాల కోసం యూనియన్ల కతీతంగా చేస్తున్నటువంటి పోరాటం న్యాయమైనదన్నారు.. వారి యొక్క సామాన్య కోరికను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలించి వారికి కేటాయించిన ఇండ్ల స్థలాలని వెంటనే వారికి అప్పగించాలని కోరారు.. అతి త్వరలో ఇళ్లస్థలాలు రావాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు.. సీనియర్ జర్నలిస్టు. జల్లారపు రమేష్ యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు చేస్తున్నటువంటి ఇళ్ల స్థలాల పోరాటనికి సంపూర్ణ మద్దతును తెలుపుతూ... యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు చేస్తున్న ఇళ్లస్థలాల పోరాటానికి బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ. న్యాయవాదులు ఎర్ర కామేష్. మారుపాక రమేష్.సాదిక్ పాషా. చిన్నికృష్ణ జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు.



# అక్రమ మట్టితోలకాలను అడ్డుకోవాలి

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 28 – ప్రభాతవార్త:**

మండలంలోని అనిశెట్టిపల్లిలో ఉన్న పెద్ద చెరువు పై అక్రమంగా తోలుతున్న మట్టి మాఫియా ఎవరనేది గుర్తించి అధికారులు తక్షణమే స్పందించి దానిపై కీలకమైన చర్యలు తీసుకోవాల్సిందిగా మనవి గత కొన్ని సంవత్సరాలుగా మట్టి మాఫియా కి గురవుతున్న పెద్ద చెరువు. రైతుల పేరు చెప్పి అర్ధరాత్రి పూట మట్టి మాఫియా చేస్తున్న వైనం ఇప్పటినుండి అయినా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ అక్రమ మట్టి రవాణా నిలిపివేయాల్సిందిగా మనవి లేనియెడల అనిశెట్టిపల్లిలోని గ్రామస్తులందరూ ముఖ్యంగా యువత . మట్టి మాఫియా కి గురవుతున్న చెరువులోనే పెద్ద ఎత్తున ధర్నా చేసి అవసరమైతే కలెక్టరేట్ ముట్టడికి కూడా అలిశెట్టిపల్లి గ్రామస్తులు అందరూ సిద్ధంగా ఉన్నారు నా విలేకర్ మిత్రులు మరియు సంబంధిత అధికారులు అందరూ కూడా మా అనిశెట్టిపల్లి చెరువును కాపాడాలని కోరుతున్నారు.

# మత సామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకుందాం

**- ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతున్న ఇఫ్తార్**

**- సమాజంలో శాంతిని నెలకొల్పుతున్న పవిత్ర రంజాన్ మాసం**

**- రంజాన్ మాస స్ఫూర్తితో రాగద్వేషాలు దూరం చేసుకోవాలి**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం, మార్చి 28 – ప్రభాతవార్త:





మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, అందుకు పండుగలు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండేలా స్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక నమాజు అనంతరం ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతాభావం పెంచుతున్నాయని అన్నారు. ప్రజల ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ ప్రభుత్వం పండుగల సమయాల్లో అధికారిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పవిత్ర రంజాన్ మాసం సమాజంలో శాంతిని నెలకొల్పుతుందని, ప్రజల, కులాలు, మతాల మధ్య గద్వేషాలను దూరం చేస్తుందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన కఠినమైన ఉపవాస దీక్షలు వారి కుటుంబాలతో పాటు సమాజంలో శాంతిని, ప్రేమను నెలకొల్పడానికి, సోదర భావం, దాతృత్వాన్ని పెంచడానికి దోహదపడుతుందని, ప్రజాస్వామ్య దేశంలో కులమతాలకతీతంగా మతసామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికోసం, ప్రజలకు కావాల్సిన మోలిక వసతులకు తాను చేస్తున్న కృషికి ప్రజలు, అధికారులు సహకరించి మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, మత గురువులు మహమ్మద్ మునావర్ హుస్సేన్, అబ్దుల్ అజీజ్ మంజార్, మత పెద్దలు జహంగీర్ షరీఫ్, రబ్ సాబ్, అబీద్ హుస్సేన్, జావీద్ సాటే, బాసిత్ భాయ్, ఖాద్రి, యాకుబ్, సిపిఐ నాయకులు దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, తూము చౌదరి, నాగా సీతారాములు, పల్లపోతు సాయి, మాజీ కౌన్సిలర్స్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలోని నిరుపేదలకు న్యాయం జరిగే వరకూ మా పోరాటం ఆగదు

**- బిజెపి బిజెపిఎంసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు**

**- నేడు 3000 మందితో జాతీయ రాష్ట్ర ముఖ్య నేతలు సమావేశం**

**- హాజరుకానున్న బిజెపి బిజెఎంసి జాతీయ ప్రధాన కార్యదర్శి**

**ఎస్.పవార్**

**- స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం**

చంద్రుగొండ ప్రభాతవార్త :



ఏజెన్సీ లో ఉన్న నిరుపేదలకు కనీస అవసరాలు తీరేంతవరకు తమ పోరాటం ఆగదని బిజెపి బిజెఎంసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలోని ఎస్ఆర్ గార్డెన్ లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఏజెన్సీ లో ఉన్న నిరుపేదల కనీస అవసరాలు ఇండ్లు, రేషన్ కార్డులు, మంచినీటి సౌకర్యం, గిరిజన గ్రామాలకు బీటి, సిసి రోడ్లు, గిరిజన మహిళ పూజారులకు వేతనాలు, గిరిజన దేవాలయాలకు దీప దూప నైవేద్యాలు కోసం నిధులు మంజూరు చేయాలని బిజెపి బిజెఎంసి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలపై నిరంత పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే ఏజెన్సీ లో ఉన్న నిరుపేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే భారత రాష్ట్రపతి కూడా తమ సమస్యలను సానుకూలంగా విని రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యలు పరిష్కరించాలని లిఖితపూర్వకంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీలో ఉన్న నిరుపేదలను పట్టించుకోవడం లేదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు తమ పోరాటాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయన్నారు. అందులో భాగంగానే నేడు దామరచర్ల గ్రామంలోని ఎస్ఆర్ గార్డెన్ లో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 39 మండలాల నుంచి మండలానికి 100 మంది చొప్పున 4000 మందితో భారీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ముందు అయ్యన్నపాలెం సర్కిల్ నుంచి దామరచర్ల లోని ఎస్ఆర్ గార్డెన్ వరకు భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఏజెన్సీలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై చర్చించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. దాంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ అలయన్స్ లో ఉన్న పార్టీలతో కలిసి స్థానిక సంస్థల్లో తమ అభ్యర్థులను నిలబెట్టే యోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా.. ఎస్ పవార్ బిజెపి బిజెఎంసి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు దక్షిణ భారత ఇన్చార్జ్, ధీరజ్ శర్మ జాతీయ అధ్యక్షుడు నేషనలిస్ట్ యూత్ కాంగ్రెస్ (ఎన్ సిపి) యష్ పా జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి (ఎన్.వై.సి ఎన్.సి.పి) పి.కె. నజేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి వర్కింగ్ కమిటీ సభ్యుడు ఎన్.సి.పి సునీల్ జాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎన్.సి.పి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొణక రామదాసు, రాజులపాటి ఐలయ్య, ముక్తి మల్లేష్, కోడెం సీతాకుమారి, పైథా సోము, కుంజ నాగేంద్రబాబు, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలను పెంచడమే వాటర్ షెడ్ లక్ష్యం

ఆళ్లపల్లి మార్చి 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నడిమిగూడెం బోడాయికుంట గ్రామపంచాయతీలలో వాటర్ షెడ్ యాత్రలో భాగంగా ప్రజలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించామని ఎంపీడీవో శ్రీను అన్నారు. శుక్రవారం వాటర్ షెడ్ యాత్రలో భాగంగా నడిగూడెం బోడాయికుంట గ్రామాలలో వాటర్ షెడ్ యాత్ర నిర్వహించి ఆ వాటర్ షెడ్ పై ప్రజలు అధికారులు గ్రామాలలో ర్యాలీ నిర్వహించి కొత్త కుంటలకు భూమి పూజ చేసి శ్రమదానంలో భాగంగా మొక్కలు నాటారు అనంతరం సమావేశం ఏర్పాటు చేసి వాటర్ షెడ్ పనులపై డి ఆర్ డిఏ వీరన్న ఎంపీడీవో శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన వాటర్ షెడ్ రథయాత్రలో భాగంగా సాగునీరు పెంపొందించుకోవడానికి భూగర్భ జలాలు ఇంకిపోకుండా పెంచడం కోసమే చెరువులు కుంటలు ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని మునగ రైతులు సాగు చేయాలని వాటర్ షెడ్ కమిటీ సభ్యులకు ప్రజలకు టీ షర్ట్స్ గిఫ్ట్స్ పంపిణీ చేసామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ జేఈ జబ్బీర్ పాషా టీఏ శంకర్ మండల అధికారులు ఎంపీ ఓ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దమ్మగుడి పాలక మండలి నియామకాన్ని పునః సమీక్షించాలి

**- విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు**

పాల్వంచ రూరల్, మార్చి 28 – ప్రభాతవార్త:

శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మ గుడి దేవాలయం పాలకమండలి కమిటీ లో నియమింపబడ్డ సభ్యులలో రీ.శి. జగన్నాథపురం గ్రామస్థులకు అవకాశం కల్పించాలని, కమిటీలో సమతుల్యత పాటించలేదని, అసెంబ్లీ ఎన్నికల నుండి కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు సరైన ప్రాతినిధ్యం లభించలేదని, కాంగ్రెస్ పార్టీ కి అనుబంధ కార్మిక సంఘానికి సంబంధం లేని ఉద్యోగులకు డైరెక్టర్ల స్థానాల్లో చోటు కల్పించడం, పాల్వంచ మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకోలేదని, దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ నాయకుల పేర్లను ఉద్దేశ పూర్వకంగా దేవాదాయశాఖ అదికారులు ఫైనల్ లిస్ట్ నుండి తొలగించడం పై విచారణ జరపాలని, మరియు కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకు రావడానికి గత 10 సంవత్సరాలుగా కష్టపడ్డ కార్యకర్తలకు చోటు కల్పించాలని, ప్రకటించిన పాలకమండలిని పునఃసమీక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, ఎండోమెంట్స్ కమీషనర్ శ్రీధర్‌లకు మెయిల్ ద్వారా పాల్వంచ మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. త్వరలో జిల్లా మంత్రులను కలిసి స్థానిక కార్యకర్తల మనోభావాలను తెలియపరుస్తామని తెలియచేసి నపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు.,పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానోత్ రాము నాయక్, బట్టు మురళి, జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు సాదం రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కొమ్రరాజు విజయ్, కాపర్తి వెంకటా చారి, పట్టణ ్ర సెల్ అధ్యక్షులు పెంకి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చు మధు, పవన్, పాల్వంచ రూరల్ కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య, హుస్సేన్ నాయక్, సతీష్, వేమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలి

ములకలపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:

ప్రతిపాదిత వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మోడీ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఉస్మాన్ ఖాన్ కోరారు. శుక్రవారం ప్రార్ధనలు అనంతరం మండల పరిధిలోని జగన్నాథపురంలో ఆల్ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు ముస్లిం సోదరులు చేతులకు నల్లరిబ్బన్‌లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉస్మాన్‌ఖాన్ మాట్లాడుతూ దేశ ముస్లిం సమాజం, ప్రతిపక్షాలు, పౌర సంఘాలు అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రస్తుత సమావేశాల్లోనే బిల్లులను ఆమోదింపచేసుకోవాలని మోడీ సర్కార్ కుట్ర పన్నిందన్నారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌లు బిల్లును అడ్డుకొని ఆమోదం పొందకుండా చూడాలన్నారు. దేశవా ్యప్తంగా ముస్లిం సమాజంలో ఇంత ఆందోళన వ్యక్తమౌతున్నా ఇంతవరకూ చంద్రబాబు తనవైఖరిని స్పష్టంగా ప్రకటించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఏ మాత్రం తేడా జరిగిన దేశవ్యాప్త నిరసనలు, ఆందోళనలు, పోరాటాలకు ముస్లిం సమాజం సిద్ధమైందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జబ్బార్, జమీర్, షబ్బీర్, వాజిద్, యాకుబ్, బాజీ బాబా, మౌలానా, జమాల్, జానీ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ ఆఫీసు ముందు నిరసన

**బోనకల్, ప్రభాతవార్త :**



బోనకల్ మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ ఆఫీస్ దగ్గర రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలను అమలు చేయనందుకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం బోనకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు రెండు గంటల పాటు నిరసన తెలియజేశారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే100 రోజులలో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటికి 15 నెలలు అవుతున్న ఇంతవరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, కొన్ని పథకాలు రైతు రుణమాఫీ, రైతు భరోసా కొద్దిమంది రైతులకే ఇచ్చారని ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్స్ ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సాధ్యం కానీ వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయాలంటే మా వద్ద డబ్బులు లేవని ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని ఇది రాష్ట్ర ప్రభుత్వం సరైన విధానం కాదని ఆరుగారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్ష అనంతరం ఆరు గ్యారెంటీల సంబంధించిన వినతి పత్రాన్ని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వర్ కి లబ్ధిదారులతో కలిసి అందజేశారు. ఈ నిరసన దీక్షలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాస్, తెల్లాకుల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్, బోనకల్ మండల మహిళా సంఘం సభ్యురాలు తెల్లాకుల రజిని, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, బోనకల్ పార్టీ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, శాఖ సభ్యులు బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, చెన్నా లక్ష్యాద్రి, ఎస్కే సిలార్, రావినూతల శాఖ సభ్యులు జోనే బోయిన గురవయ్య, రామాపురం సీనియర్ నాయకులు కొండ నాగేశ్వరరావు, రాయన్నపేట నాయకులు వీరంకి ధనమూర్తి, ముష్టికుంట శాఖా సభ్యులు కొమ్మినేని పురుషోత్తం, ఏసుపొగు బాబు, బంక శ్రీను, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎస్ స్సి కార్పొరేషన్ రుణాలను రద్దుచేయటం దుర్మార్గం: సిపిఐ

**బోనకల్, ప్రభాతవార్త:**



ఎస్‌స్సి కార్పొరేషన్ రుణాలను రద్దుచేయటం దుర్మార్గమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ...ఎ స్సి కార్పొరేషన్ లో 2020 21 సంవత్సరం నుండి ఎంపికయిన లబ్ధిదారులకు రేపో మాపో రుణాలు ఈ ఆర్థిక సంవత్సరం మార్చి లో అకౌంట్ లలో జమచేస్తారని ఎదురు చూశారని అన్నారు. ఇది ఇలా ఉండగా అసలుకే ఎసరు పెట్టారని, కొండ నాలుకకు మందువేస్తే ఉన్న నాలుక ఊడినట్లు గత నాలుగు సంవత్సరాలు ఊరించి నిధులు ఇవ్వకుండా సంవత్సరం పేరు మార్చి రాజీవ్ యువ వికాసం పేరున లబ్ధిదారుల నిరీక్షణకు నీళ్లుచల్లారని అవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వంలో నైనా సబ్సిడీ నిధులు జమ చేస్తారనుకొంటే నాలుగు సంవత్సరాల నుండి ఎంపికయినా లబ్ధిదారులు దరఖాస్తులు ఆకస్మాత్తుగా కంప్యూటర్ సర్వర్ లో రిజెక్ట్ చేయటం వలన వారి నెత్తిన పిడుగు పడ్డట్టు అయిందని అన్నారు. ఒకవైపు నిరుద్యోగం, ఇంకోవైపు వయోపరిమితి దాటి కుటుంబ పోషణ భారంగా మారిన తరుణంలో కనీసం ఎస్ సి కార్పొరేషన్ ద్వారా నైనా స్వయం ఉపాధి పొందే యూనిట్ లు పెట్టుకొందామని దరఖాస్తు చేయగా అధికారులు ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఆనాటి నుండి కళ్ళు కాయలు కాచే దాకా ఎదురు చూస్తున్నా...వారి భావి భవిష్యత్ కు రాజీవ్ యువ వికాసం అనే కొత్త పథకం రచించి తిరిగి మరలా వారినే దరఖాస్తు చేయమనడం హాస్యాస్పదం అని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ లో జిల్లావ్యాప్తంగా వివిధ యూనిట్ లకు సుమారు 6 వేల మంది దరఖాస్తు చేశారని అన్నారు. నైపుణ్యం లేనివారిని నైపుణ్యం ఉన్న వారిని వేరుచేసి అంబేద్కర్ భవనంలో 01 జులై 2021 న ఇంటర్వ్యూ లు నిర్వహించదని తెలిపారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం సుమారు 600 మందిని ఎంపిక చేశారని, వారిలో నైపుణ్యంలేని వారికి శిక్షణ కూడా ఇచ్చారని అన్నారు. ఆఘ మేఘాల మీద 26 నవంబర్ 2022 న అందరికి కవరింగ్ లెటర్స్ ను కూడా ఇష్యూ చేసి నేటికీ సబ్సిడీ నిధులు అకౌంట్లలో జమచేయకుండా దరఖాస్తులను తిరస్కరించి, మరలా కొత్తగా దరఖాస్తు చేయమనడం దుర్మార్గమని అని దళిత మేధావులు, నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా గత 202021 నుండి ఎంపిక అయిన లబ్ధిదారులు దరఖాస్తు లను యధావిధిగా పునరుద్ధరించి సబ్సిడీ నిధులు మంజూరు చేయాలని మరలా వారు దరఖాస్తు చేయకుండా మినహాయించాలని కోరారు. ఇప్పటికైనా నిరుద్యోగుల ఆవేదన అర్థం చేసుకొని ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.

# సిలువ ధ్యాన ప్రత్యేక ప్రార్థనలు

**బోనకల్, ప్రభాతవార్త :**



బహిరంగ సిలువ మార్గం లో పాల్గొన్న మధిర విచారణ ఫాదర్ శాంత కుమార్,శౌరి ఫాదర్మండలం కలకోట గ్రామంలో పరిశుద్ధ శిలువ మార్గం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఏసుక్రీస్తు శిలువలో పడిన శ్రమలు గుర్తు చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు కలకోట ఆర్ సి.యం చర్చిలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా దీక్ష పరులు అధిక సంఖ్యలో పాల్గొని సిలువ మోసుకుంటూ 14 స్థలాలు ధ్యానం చేశారు ఈ సిలువ ధ్యాన కూడికలలో సంఘ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరిశుద్ధ శిలువ మార్గాన్ని ఘనంగా నిర్వహించారు.

# శ్రీ నరసింహాఆవరణ ఆవరణర్చ గ్రంథ ఆవిష్కరణ



**బోనకల్, ప్రభాతవార్త :**

రావినూతల గ్రామ వాస్తవ్యలుడాక్టర్ ఇంగువ. మురళీకృష్ణ శర్మ సిద్ధాన్తిచే రచింపబడిన, శ్రీ లక్ష్మీ నరసింహా ఆవరణార్చన కల్పం అనే గ్రంథమును, పుష్పగిరి మహాసంస్థానం పీఠాధిపతులు శంకరాచార్య జగద్గురు శ్రీ విద్యాశంకరభారతీ స్వామి వారు, మార్చి 27వ తారీఖు నాడు, హైదరాబాద్ బేగంపేటనందు గల పుష్పగిరి పీఠంలో, ఆవిష్కరణ చేశారు. పీఠాధిపతి, విద్యాశంకరభారతీ స్వామివారు మాట్లాడుతూ.. దుర్లభమైనటువంటి నరసింహస్వామివారి ఉపాసన మరియు అర్చన విధానమును తెలిపేటటువంటి గ్రంథము తెలుగు లిపిలో ఇది మొట్టమొదటిది అని ప్రశంసించారు. ఇటువంటి గ్రంథ రచన వలన గ్రంథకర్త జన్మ సార్ధకమైందని కొనియాడారు. నృసింహ ఉపాసన ఎల్లప్పుడు జరిగే పుష్పగిరి పీఠంలో ఈ గ్రంథ ఆవిష్కరణ జరగటం నరసింహస్వామి అనుగ్రహం చేతనే సాధ్యమైనదని పలికారు. అపూర్వమైన రచన చేసినందుకు గ్రంథకర్తను పండితశాలువా మరియూ పుష్ప మాలతో సత్కరించి, రాబోవుకాలములో, ఇటువంటి అనేక గ్రంథములు రచనచేసే శక్తిని శారదా చంద్రమోళీశ్వరులు, నృసింహస్వామి ప్రసాదించాలని ఆకాంక్షించారు.




# రైతులకు అండగా ఉంటూ సొసైటీ అభివృద్ధి

## - గ్రామంలో రైతు రుణమాఫీ రూ. 3.5 కోట్లు

**మధిర మార్చి 28 ప్రభాతవార్త :**



రైతులకు సహకారం అందిస్తూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ తెలిపారు. శుక్రవారం సొసైటీ ఆవరణలో సహకార సంఘం మహాజన సభ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.రైతులకు సకాలంలో రుణాలు అందించడంతోపాటు సబ్సిడీ ఎరువులు,విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కింద రూ.3.50 కోట్ల రుణమాఫీ అయిందని తెలిపారు. సంఘం ఖాతాదారులు సంఘంలో తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా చెల్లించి సంఘం ఆర్థిక ఎదుగుదలకు తమ తోడ్పాటు అందించాలని కోరారు.సంఘం అభివృద్ధి లక్ష్యంగా సంఘం పాలకవర్గంతో పాటు సిబ్బంది పని చేస్తున్నారని ఈ సమన్వయ సహకార తోడ్పాటుతో సంఘం లాభాల బాటలో ఉందని అన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్ ఏడుకొండలు,సంఘం సెక్రెటరీ నెలకుదుటి వెంకటేశ్వరరావు,ఏ ఎస్ ఎస్ ఇ సెక్రెటరీ అయితం శ్రీనివాసరావు,సంఘం డైరెక్టర్లు,సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర సీనియర్ కళాకరులకు ఘన సన్మానం

**మధిర మార్చి 28 ప్రభాతవార్త :**



జాతీయరంగ స్థల దినోత్స వాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో శ్రీ సత్య సాయి నాట్యమండలి కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మధిర కు చెంది నసీనియర్ కళాకారులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ గడ్డం సుబ్బారావు లను ఘనంగా సన్మానించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పరిధిలో గడిచిన 50 ఏళ్లుగా ఈ ప్రాంతంలో రంగస్థల నాటక రంగాన్ని ప్రోత్సహిస్తూ కళాకారులను తీర్చిదిద్దుతూ పేద కళాకారులకు ప్రభుత్వం ద్వారా పెన్షన్ సదుపాయాన్ని కల్పించి గౌరవించేలా కృషి చేసిన వీరికి, కళాకారులకు సముచిత గౌరవాన్ని కల్పిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ను వారు అభినందించారు. మధిర మండలం మాటూరు గ్రామానికి చెందిన గడ్డం సుబ్బారావు శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్తు స్థాపించి ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక నాటక పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తిరువూరు కళాకారులు కొనియాడారు.కృష్ణ ప్రసాద్ , సుబ్బారావులను శాలువాలు పుష్ప గుచ్చాలు మెమోంటో లతో ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామవరపు ప్రసాద్, పాత పట్టు సుదర్శన్ రెడ్డి గోపి లతోపాటు పలువురు సత్యసాయి నాట్య మండలీ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో సరికొత్తరికార్డు

**- ఒకేరోజు 1.4లక్షల క్యూబిక్‌మీటర్లు వెలికితీత**

**- పీకేఓసీ-2లో రికార్డుస్థాయిలో ఓబీ వెలికితీత**

**- ఇదేస్ఫూర్తితో పనిచేయాలి : మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**- మణుగూరు ఏరియా ఉద్యోగులకు సీఅండ్‌ఎండీ అభినందనలు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి28 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ–2 గని సరికొత్త రికార్డును సృష్టించింది. ఒకేరోజు డిపార్ట్‌మెంటల్ ద్వారా లక్షానాలుగువేల క్యూబిక్‌మీటర్ల ఓబీని వెలికితీసి తన రికార్డును బ్రేక్‌చేసింది. 2021లో లక్షావెయ్యి క్యూబిక్‌మీటర్ల ఓబీ తీసి రికార్డు సృష్టించిన అధికారులు 2025లో ఒకేరోజు లక్షానాలుగువేల క్యూబిక్‌మీటర్లు వెలికితీసి కొత్తరికార్డును సృష్టించారు. సమిష్టికృషితో ఏరియా అధికారులు, కార్మికులు రికార్డుస్థాయిలో ఓబీని వెలికితీయడంతో సింగరేణి సంస్థ సీఅండ్‌ఎండీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

**– వరుసగా ఐదేండ్లు..**

వరుసగా ఐదేండ్ల నుంచి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు అందుకుంటున్న పీకేఓసీ–2గని తన రికార్డును తానే బ్రేక్ చేసుకొని గురువారం ఒకేరోజు లక్షానాలుగువేల క్యూబిక్‌మీటర్ల ఓబీని ఏరియా అధికారులు, కార్మికులు సమిష్టికృషితో సాధించి రికార్డు



సృష్టించారు. సాధారణంగా మూడు షిఫ్ట్‌ల్లో కలిపి రోజూవారి టార్గెట్ 62వేల క్యూబిక్‌మీటర్లు ఉండగా గురువారం ఒక్కరోజు 22.5గంటల్లో లక్ష్యానాలుగువేల క్యూబిక్‌మీటర్ల ఓబీని తీయడంతో బెస్ట్‌మైన్‌గా ఘనత దక్కించుకుంది. 2021లో లక్షావెయ్యి క్యూబిక్‌మీటర్ల ఓబీ తీసి రికార్డు సృష్టించిన



అధికారులు 2025 లో మార్చి 27న ఒకేరోజు లక్షానాలుగువేల క్యూబిక్‌మీటర్లు వెలికితీసి కొత్తరికార్డును సృష్టించారు. ఈ ఏడాది 2024–25 ఆర్థిక సంవత్సరంలో బెస్ట్‌పర్ఫామెన్స్ అవార్డు కూడా అందుకుంది. వరుసగా 5ఏళ్లుగా బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు అందుకోవడంతోపాటు ఓబీ వెలికితీతలో తన రికార్డును తానే తిరగరాసింది. ఒకేరోజు అత్యధిక ఓబీ వెలికితీయడంతో సింగరేణి సీఅండ్‌ఎండీ ఎన్.బలరాంనాయక్ ఏరియా అధికారులకు, కార్మికులకు, కార్మికసంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు.

**– ఇదే స్ఫూర్తితో పనిచేయాలి: ఏరియా జీఎం దుర్గం రాంచందర్**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ–2లో ఒకేరోజు 1.4లక్షల క్యూబిక్‌మీటర్ల ఓబీని వెలికితీసి రికార్డు సృష్టించారని, ఇదేస్ఫూర్తితో అధికారులు, కార్మికులు పనిచేయాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఒకేరోజు 1.4లక్షల క్యూబిక్‌మీటర్ల ఓబీని వెలికితీసినందుకుగాను పీకేఓసీ–2 అధికారులకు, కార్మికులకు, కార్మికసంఘాల నాయకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# భానుడి భగ...భగ...



**- రోజురోజుకు పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు**

**- 40 డిగ్రీలకు చేరిన ఎండలు**

**- అల్లాడిపోతున్న ప్రజలు**

**- శీతల పానీయాలకు పెరిగిన గిరాకీ**

**కొత్తగూడెం, మార్చి 28 – ప్రభాతవార్త:**

వేసవి కాలం సమీపించడంతో భానుడు భగ..భగమంటున్నాడు... వేసవికాలం ప్రారంభంలోనే ఎండలు దంచికొట్టడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో ప్రజలు బయటికి రావాలంటేనే ఇబ్బంది పడుతున్నారు. మార్చి





నెలలోనే వేసవి తీవ్రత అధికంగా ఉండటంతో ఇక రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉండనుందని ప్రజలు భయపడుతున్నారు. అసలే సింగరేణి ప్రాంతం.. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల కంటే కొత్తగూడెంలో అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం సర్వసాధారణమే అయినా కానీ ప్రజలు ఎండ వేడిమికి అల్లాడిపోతున్నారు.

**– 40 డిగ్రీలకు చేరిన ఎండలు....**

వేసవి ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. శుక్రవారం 40 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇంటి నుంచి బయటికి రావాలంటేనే జంకుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు ఉదయం ఏడు గంటల నుంచే ఎండ తీవ్రత ఉండటంతో అత్యవసరం అయితేనే తప్ప ఇంటి నుంచి ఎవరూ బయటికి రావడానికి ఇష్టపడటం లేదు. ఎండ వేడిమి నుంచి రక్షించుకునేందుకు ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారు. శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. భానుడు ఉగ్రరూపం దాల్చడంతో చిరువ్యాపారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. మద్యాహ్నం సమయంలో గిరాకీలు లేకపోవడంతో తమ వ్యాపారాలు బంద్ చేసుకొని సాయంత్రం వేళల్లో తెరవాల్సి వస్తోందని చెప్పలేకపోతున్నారు.

**– నిర్మానుష్యంగా మారుతున్న రహదారులు...**

ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో మద్యాహ్నం సమయంలో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎటువైపు చూసినా కానీ ప్రధాన రహదారి మొత్తం జనం లేక కర్ఫ్యూని విదించినట్లు కనిపిస్తోంది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వాహనదారులు, పాదచారులు ఎవరూ కూడా బయటికి రాలేకపోతున్నారు. ప్రజలు ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. దాహార్తిని తీర్చుకునేందుకు ప్రజలు శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో శీతల పానీయాలకు, జ్యూస్‌లకు గిరాకీ పెరిగింది.



# రామాలయ మాఢవీధుల విస్తరణలో భూబాధితులకు చెక్కులు పంపిణీ

**-చెక్కులను అందజేసిన ఆర్డీవో దామోదర్‌రావు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ భాగంగా భూములు కోల్పోయిన బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నష్టపరిహారం మంజూరు చేయగా సదరు బాధితులకు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో చెక్కులను ఆర్డీవో దామోదర్ రావు అందజేశారు. ఈ



సందర్భంగా ఆర్డీవో దామోదర్‌రావు మాట్లాడుతూ ..40కుటుంబాలకు రూ.34 కోట్ల 45 లక్షల 86 వేల 439లు మంజూరు అవ్వగా 17 కుటుంబాలకు రూ.10కోట్ల 82లక్షల విలువ గల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. అందుకున్నారు. మిగతా వారికి నేడు అందజేయనున్నట్లు తెలిపారు.

# 30న పామాయిల్ ఫ్యాక్టరీ భూమి పూజకు తరలిరండి

**-కృషీ వలుడు మంత్రి తుమ్మలకు రైతులు కృతజ్ఞతలు**

**-నియోజకవర్గ సమావేశంలో డాక్టర్ మట్ట**

**సత్తుపల్లి మార్చి 28 ప్రభాతవార్త :**



సత్తుపల్లి నియోజకవర్గం ఏం సూర్ మండలం కల్లూరుగూడెం గ్రామంలో నూతనంగా ఆధునాతన టెక్నాలజీతో నిర్మించ తలపెట్టిన పామాయిల్ ఫ్యాక్టరీ ఈనెల 30వ తారీఖున భూమి పూజ కార్యక్రమం జరుగుతున్న దృష్ట్యా నియోజకవర్గంలోని ఆయా మండలాల రైతులు పెద్ద సంఖ్యలో హాజరు అవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల నాయకుల సమావేశంలో డాక్టర్ దయానంద పై విదంగా అన్నారు. ఖమ్మం జిల్లాలోని తొలిసారిగా సత్తుపల్లి నియోజకవర్గంలో నిర్మిస్తున్నపామాయిల్ ఫ్యాక్టరీ మంజూరు చేయించి నిర్మాణాలకు దాదాపు 200 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి రైతుల పాలిటి పెన్నిధి కృషి వలుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులు పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక్కడ మంజూరైన ఈ ఫ్యాక్టరీ ఇతర జిల్లాలకు పోకుండా మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ ప్రాంతంలోని నిర్మించాలని పట్టుదలతో తెలుగు సంవత్సరాది ఉగాది పండగ పర్వదినాన భూమి పూజ చేయటానికి ఆయిల్ పెడ్ చేరంగం సిద్ధం చేయటం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో 250 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూలు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంజూరు చేయించారని అన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటానికి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద ల కృషి సహాయ సహకారాలు తో నియోజకవర్గంలో 450 కోట్లతో ఈ రెండు ప్రాజెక్టులు మంజూరు చేయటం గర్వించదగ్గ విషయం అని డాక్టర్ దయానంద అన్నారు. త్వరలో నియోజకవర్గంలో నూతన ఐటిఐకాలేజీ, నర్సింగ్ కాలేజ్,పాలిటెక్నిక్ కాలేజీ కూడా నిర్మించడం జరుగుతుందని డాక్టర్ దయానంద అన్నారు. రాజీవ్ యువ వికాస్ ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు సబ్సిడీ ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తద్వారా యువత వారి కాళ్ళ మీద వాళ్లు స్వయం శక్తితో నిలబడగలుగుతారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఉగాది పర్వదినాన పామాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేయడానికి జిల్లా కు చెందిన పై ముగ్గురు మంత్రులతో పాటు పలువురు మంత్రులు కూడా వస్తున్న సందర్భంగా ఆరోజు ఏంసూరు మండలం మర్లపాడు రింగు సెంటర్ నుంచి సాయంత్రం మూడు గంటల భారీ ర్యాలీతో కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించే ప్రదేశం వద్దకు తరలి వెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు డాక్టర్ మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, గాదే చెన్నారావు, దూదిపాల రాంబాబు, తోట సుజల రాణి ,తదితర ఐదు మండలాలకు చెందిన పార్టీ ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

# ప్రాక్టికల్ పరీక్ష

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి28 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ–2, మణుగూరుఓసీ, బేస్‌వర్క్‌షాప్‌లో పనిచేసే జనరల్‌మజ్దూర్లకు ఈపీజీహెచ్ అర్హతగల అంతర్గత ఉద్యోగులకు శుక్రవారం ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, వీరభద్రుడు, ఎస్.రమేష్, సుదర్శన్‌రెడ్డి, సింగు శ్రీనివాస్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేసే విధంగా చర్యలు

**రైతులకు ప్రత్యామ్నాయంగా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషించాలి**

**ప్యాక్స్ సభ్యత్వం యాక్టివ్ గా ఉండేలా చర్యలు**

**జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం, మార్చి 28, ప్రభాతవార్త :**

ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఆశించిన రీతిలో పని చేయడం లేదని అన్నారు. రైతులకు సరైన సమయంలో తక్కువ వడ్డీతో పెట్టుబడి అందించడం, రైతుల నుంచి డిపాజిట్ సేకరణ జరగాలని అన్నారు. ప్యాక్స్ లో ఉన్న సభ్యులు యాక్టివ్ గా ఉండేలా చూడాలని అన్నారు. ప్యాక్స్ రైతులకు ఉపయోగపడే నూతన కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళిక చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ప్యాక్స్ సరిగ్గా పని చేస్తున్నాయో వివరాలు సేకరించి రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్యాక్స్ ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, ఫిష్ ఫార్మింగ్, ఫిష్ పాండ్స్, ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి అంశాల పై అవగాహన కల్పించేందుకు సమావేశాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. సింగరేణి మండలంలో కోతుల బాధ అధికంగా ఉందని, వీటి పరిష్కారానికి రైతులు ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై స్టడీ చేయాలని అన్నారు. రైతులకు ఇతర ఆదాయ మార్గాలు ఎలా కల్గించాలి అనే అంశంపై కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. పశు సంవర్ధక, మత్స్య శాఖ ద్వారా రైతులకు ప్రత్యామ్నాయంగా ఆదాయం లభించేలా పథకాలను రూపొందించాలని అన్నారు. రెగ్యులర్ గా ప్యాక్స్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద 3 ప్యాక్స్ ద్వారా వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రైతుల ఉత్పత్తి మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశంలో కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ప్యాక్స్ లోని యాక్టివ్ సభ్యులను తీసుకొని ఎఫ్.పి.ఓ. ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎల్. సుజిత్ కుమార్, జిల్లా కో ఏ ఆపరేటివ్ అధికారి జి. గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి జి. శివ ప్రసాద్, జిల్లా పశు సంవర్ధక శాఖ ఏ.డి. డాక్టర్ కే. శ్రీరమణి, డిసిసిబి సిఈఓ ఎన్.వి. ఆదిత్య, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్

## ఖమ్మం జిల్లా టిజిఇజేఏసీ కో చైర్మన్‌గా ఐ కృష్ణార్జునరావ్ ,కార్యదర్శిగా ఏ తిరుపతిరావు ఎన్నిక

**ఖమ్మం, మార్చి 28, ప్రభాతవార్త :**



ఖమ్మం జిల్లా ఉద్యోగ ,ఉపాధ్యాయ, అధ్యాపక, ఉద్యోగులకు సంబంధించిన గిబినిరితిది ఖమ్మం జిల్లా కమిటీ లో కో చైర్మన్గా నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు ఐ కృష్ణార్జునరావ్, కార్యదర్శిగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు ,ఏ తిరుపతిరావు ఎన్నిక కావడం పట్ల తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ 475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, రాష్ట్ర మహిళా కార్యదర్శిలు రజియా సుల్తానా మేడం ,షాహినా బేగం మేడం, ఖమ్మం జిల్లా గిబిరిలితి 475 అధ్యక్ష కార్యదర్శులు గుమ్మడి మల్లయ్య ,కొండా వినోద్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ కంచర్ల శ్రీకాంత్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ పి మురళీ కృష్ణ కోశాధికారి భాస్కర్, రాష్ట్ర కౌన్సిలర్ శి సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ నరసింహారావు, తదితరులు హర్షం ప్రకటించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారంలో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.



## 45వ డివిజన్‌లో పలువురికి జరిమానా

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 28 ప్రభాతవార్త**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 45 డివిజన్ స్టేషన్ రోడ్ లో బాలాజీ బార్ వాళ్ళు రోడ్డు మీద గార్బేజ్ డంపు చేసినందుకు గాను వారికి మున్సిపల్ అధికారులు 2000 జరిమానా విధించడం జరిగినది. అంతే అదే డివిజన్లో ఫోటో ఫ్రేమ్ వర్క్ షాప్ వారు పాన్ షాప్ వారు రోడ్డు మీద చెత్త వేసినందుకుగాను వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరిగింది.

## త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందు




**ఖమ్మం విద్యా విభాగం మార్చి28, ప్రభాతవార్త**

రంజాన్ మాసం సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందును జరుపుకున్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసం చేస్తూ నెల అంతా ఆధ్యాత్మిక చింతనతో గడుపుతారు. ఈ సందర్భంగా వారు ఉపవాస దీక్షలో ఉండి కఠినమైన నియమాలను పాటిస్తారు వీటన్నిటిని వివరిస్తూ త్రివేణి పాఠశాలలో రంజాన్ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ శాంతి సహనం ఇస్లాం మూల సూత్రాలని వాటిని పాటించి సమాజంలో శాంతిని నెలకొల్పాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, త్రివేణి పాఠశాల సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చిమ్మపుడిలో చెక్కుల పంపిణీ

**రఘునాథపాలెం మార్చి 28 ప్రభాతవార్త**




రఘునాథపాలెం మండలం ఛిమ్మపూడి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయనిదినుండీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఇటీవలే అనారోగ్యానికి గురి అయిన దేశాగని బాబు మనవడు, పెంద్ర నారాయణ భార్య వీరులకు ఆరోగ్య రీత్యా్వ్వ చెక్కులను అందించడం జరిగినది ఇట్టి కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జొనెబోయినా పాపయ్య గారి ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో దిరిశాల వేంకటేశ్వర రావు దీప్లా పూర్ణ గారు మరియూ మారం కరుణాకర్ నర్సిరెడ్డి ఎర్ర కర్ణకర్ అల్లు వెంకట రెడ్డి నాగన్న పుల్లయ్య గారు రహీంప్యాష సత్యనారాయణ కణతల వెంకన్న శేషి నరేష్ మరియూ ఇంకా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఇన్స్పైర్ ఇండియా సైన్స్ టెక్నికల్ ఎక్స్పో

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 28, ప్రభాతవార్త**



ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో శుక్రవారం ఎన్ ఆర్ ఎస్ సి, ఇస్రో డి ఆర్ డి ఓ డి ఆర్ డి ఎల్ సహకారంతో కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఎక్సెన్స్ హైదరాబాద్ వారిచే ఇన్స్పైర్ ఇండియా సైన్స్ అండ్ టెక్నికల్ ఎక్స్పో ను కళాశాల ఆవరణలో ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఈ సదవకాశాన్ని తమ కళాశాలకు కల్పించినందుకు కలామ్స్ ఇన్స్టిట్యూట్ అధినేత నరేష్ ఇండియన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కెలామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెంట్ అధినేత నరేష్ ఇండియన్ మాట్లాడుతూ ఈ సంస్థ ప్రారంభించడానికి ఒక ముఖ్య ఉద్దేశం అబ్దుల్ కలాం గారి దార్శనికతతో ప్రేరణ పొంది, మరి అబ్దుల్ కలాం కళలను నేటి యువతకు చేరే లాగా ఈ సంస్థను స్థాపించడం జరిగిందని తెలిపారు, ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంల నువ్వా శ్రీనివాసరావు కన్వీనర్ ప్రేమ, టెస్మా అధ్యక్షులు జి కాంతారావు , మధు విద్యాలయ సంస్థ అధినేత ఏం వీరభద్రం సైంటిస్ట్ ఆర్ శ్రీనివాస్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇస్రోకె వీరబ్రహ్మం సైంటిస్ట్ డి ఆర్ డి ఓ అనలాగ్ ఆస్ట్రోనాట్ సైంటిస్ట్ నాసాజాహ్నవి దంగేటి జాహ్నవి , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్, కళాశాలకు చెందిన అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపుల పేరుతో అల్లర్లు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- స్థానిక ఎమ్మెల్యే పేరు బద్నాం చేస్తున్నారు
- గిరిజన సొసైటీల మధ్య చిచ్చు పెట్టి దౌర్జన్యంగా ఇసుక క్వారీల అక్రమణలు
- సీపీఐ రా్ట్ర్రష కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి28 ః**

పినపాక నియోజకవర్గంలో ఇసుక ర్యాంపుల పేరుతో ఆదివాసీ గిరిజన గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్యాచారి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో గోదావరికి రెండు వైపుల సుమారు 20 ఇసుక ర్యాంపుల్లో గిరిజన సొసైటీల ద్వారా ప్రభుత్వ ఇసుక తరలింపు జరుగుతుందని, ఇటీవల కొందరు ఇసుక కాంట్రాక్టర్లు కొత్తగా సొసైటీల పేరుతో గిరిజనులను రెండు వర్గాలుగా చీల్చి గొడవలు పెడున్నారని అన్నారు. గిరిజన సొసైటీల మధ్య చిచ్చు పెట్టి దౌర్జన్యంగా ఇసుక క్వారీల అక్రమణలు చేస్తున్నారని అన్నారు. 2009 నుంచి పినపాక నియోజకవర్గంలో ఇసుక ర్యాంపులు ప్రారంభించినప్పటి నుంచి 16 ఏళ్లుగా అసలు ఏలాంటి గొడవలు లేవన్నారు. పినపాక ఏజెన్సీలో ఇసుక ర్యాంపులను నమ్ముకుని వందల కుటుంబాల నిరుపేదలు జీవిస్తున్నారని అన్నారు. కొత్తగా 2019 నుంచి రాజకీయ జోక్యం వచ్చిందన్నారు. అక్రమార్కులు కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల పేరుతో ఇసుకను అక్రమంగా తరలించారని అన్నారు. ప్రధానంగా బోయపాటి వాసు, గంటా రమేష్ అనే ఇద్దరు కాంట్రాక్టర్లు ఈ ప్రాంతంలో ఇసుక క్యారీల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తూ ఆదివాసి గిరిజనుల మధ్య సొసైటీల పేరుతో చిచ్చుపెట్టి గొడవలు, కొట్లాటలు పెట్టి పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కించారని అన్నారు. ఒక్కరు గతంలో మాజీ మంత్రి పేరుతో ఇసుకను అక్రమంగా తరలిస్తే ఇంకొక్కరు స్థానిక ఎమ్మెల్యే పేరు బద్నాం చేస్తున్నారని అన్నారు. ఇరువురు ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో గిరిజనులను సొసైటీల పేరుతో చీల్చి రాజకీయ పలుకుబడితో ఇసుకను దౌర్జన్యంగా తరలిస్తున్నారని అన్నారు. ఆ ఇద్దరు ఈ ప్రాంతంలో గొడవలకు కారణమవుతున్నారని అన్నారు. ఇసుక ర్యాంపుల పేరుతో స్థానిక ఎమ్మెల్యే పేరును కొందరు అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు చేస్తున్నారని అలాంటి వారికి ఎలాంటి అవకాశాలు ఇవ్వద్దని వారిని దూరంపెట్టాలని ఎమ్మెల్యేను సీపీఐ పార్టీ తరుపున కోరారు. కొందరు గతంలో ఎమ్మెల్యే పేరును అడ్డుపెట్టుకుని అక్రమంగా ఇసుక తరలింపుతో పాటు నిరు పేదల, సింగరేణి కార్మికుల భూములను, అమయాక గిరిజనులను అడ్డుపెట్టుకుని లక్షల రూపాయాలు వసూళ్లు చేశారని, అప్పట్లో సీపీఐ పార్టీ తరుపున ఎమ్మెల్యేకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే వీటన్నింటిపై దృష్టిపెట్టి అందరికీ గిరిజనులకు, గిరిజనేతరులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఎస్వీ నాయుడు, దశరథం, రాములు, ప్రసాద్, ఏడుకొండలు, సీతారామలు, రాజబాబు, తోట రమేష్, రావుల రాములు తదితరులు పాల్గొన్నారు.




## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 28:**

క్రీడల వలన శారీరక దారుడ్యాం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని బిఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, సూదిరెడ్డి గోపిరెడ్డి అన్నారు. శుక్రవారం ఉమ్మడి గొందిగూడెం పంచాయతీ లో నిర్వహించబడుతున్న తాటి రామయ్య మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిదులు గా హాజరై వారు మాట్లాడుతూ క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమం లో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ పాయం భద్రమ్మ, సర్వేస్వరావు, సోయం నరసింహారావు, గోల్లపల్లి నాగేశ్వరావు, గొందిగూడెం యూత్ కమిటీ సభ్యులు, తాటి నాని, వెంకటలక్ష్మి, యూత్ లీడర్ ఉప్పునూతల మహేష్, గొండిగూడెం కొత్తూరు మాజీ సర్పంచ్ సూరిబాబు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంశాఖ రైతులకు అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, 28ః**



మణుగూరు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కమలాపురం, చిన్నరాయిగూడెం గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యవసాయం విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు రైతలకు నీటి సంరక్షణ, మునగపంట సాగు,వ్యవసాయ యాంత్రీకరణ పధకం తదితర అంశాలపైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు మడకం సీతారాములు, మునిగెల భిక్షం, శ్యామల రామచంద్రు, తెల్లం ధర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఇఫ్తార్ విందు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి28ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బాంబా కానీ మహమ్మదీయ మజీద్‌లో మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడు మత సామారస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని అన్నారు. ప్రవిత రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయతకు, మత సామరస్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ



బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, ఎనిక ప్రసాద్, ఎండీ హబీబ్, రమణ, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు ఇజ్రాయిల్, రామాచారి, మస్తాన్, ముకేశ్ కుమార్, సేవ, వినయ్‌కుమార్, పి శ్రీనివాస్, ప్రసాద్, ఇమ్రాన్, దుర్గాప్రసాద్, రాము, రమేష్, వినోద్, నరేస్, కల్యాణ్‌కుమార్, రాజేష్, వెంకటేష్, రేవన్, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి28 ః**



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) షటిల్ క్రీడాకారులను శుక్రవారం చీఫ్ ఇంజనీరు బి.బిచ్చన్న ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు చెల్పూర్ నందు ఇంటర్ ప్రాజెక్టు షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో తృతీయస్థానం కైవసం చేసుకున్న బీటీపీఎస్ క్రీడాకారులు మర్యాదపూర్వకంగా సీఈ బిచ్చన్నను కలవడంతో ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు పి.పార్వతి, మరళీకృష్ణ, స్పోర్ట్స్ సెక్రెటరీ కల్తీ నర్సింహారావు, మేనేజర్ జి.వెంకట్, కెప్టెన్ బి.సత్యనారాయణ, బి.సతీష్‌రెడ్డి, డి.శ్రీనివాసులు, వై.శ్రీనివాస్, కె.శ్రీకాంత్, జి.సురేష్, జి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడ్డికి ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి28 ః**

మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బద్దం శ్రీనివాసరెడ్డి ఎన్నికైన సందర్భంగా శుక్రవారం మణుగూరు రెడ్డీస్‌సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇటీవల పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సూరపరెడ్డి తరుణ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డీస్‌సంక్షేమసమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, రెడ్డీస్‌సంక్షేమసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమ విద్య అభ్యాసన

- ఎంఈఓ నాగయ్య



**పినపాక ప్రభాత వార్త, మార్చి 28:**

విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమ విద్య అభ్యాసన అందుతుందని మండల విద్యాధికారి కొమరం నాగయ్య అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం బడి ఈడు పిల్లల ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించాలని ఆయన తల్లితండ్రులను కోరారు.ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా, ఇష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందిస్తూ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కలిగించినట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విజయవంతంగా రెండు మోటార్ యూనియన్ల విలీన సభ

**ఇల్లెందు అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త:**




తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్, తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు అనుబంధం రాష్ట్ర స్థాయి విలీన సభ శుక్రవారం ఇల్లందు లో పెన్షనర్ల భవన్ లో జరిగింది. జెండా ఆవిష్కరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం రెండు మోటార్ యూనియన్ల రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి వీరభద్రం, తోడేటి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సభలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఐ.కృష్ణ, ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో 12కోట్ల మంది మోటార్ కార్మికులు పనిచేస్తున్నారని వీరికి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసినప్పటికీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12వేల రూపాయలు తక్షణం చెల్లించాలని, నిరుపేద ఆటో మోటార్ కార్మికులకు ఇందిరమ్మ పథకం కింద డబుల్ బెడ్ రూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2013లో చీలిన మోటార్ యూనియన్లు ఈరోజు నుండి ఒకే యూనియన్ గా ఏర్పడుతుందని అన్నారు. మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో అనేక పోరాటలు చేయవలసిన అవసరం ఆసన్నమైందని వారన్నారు. ఈ సభలో తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి.రాసుద్దీన్, తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఈ.నరేష్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి తదితరులు ప్రసంగించారు. సభ ప్రారంభంలో అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మోనం పాటించి సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో మోటార్ యూనియన్ల రాష్ట్ర నాయకులు ఎం.మల్లికార్జునరావు, డి.మోహన్ రావు, ఎల్.మారుతిరావు, పోలెబోయిన కిరణ్, కోరం మంగ్ల, రామ్ సింగ్, రామిరెడ్డి, రవి, ఇక్కిరి సిద్ధులు, యనగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుకను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులపై దాడికి యత్నం

**- చంద్రుతండా సమీపంలో ఘటన**



**టేకులపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేపులుపల్లి మండలంలోని చంద్రు తండ సమీపంలో ఫారెస్ట్ అధికారులపై అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న అక్రమార్కులను అడ్డుకున్న అధికారులపై దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లో కెళ్తే.... చంద్రు తండా సమీపంలో ఫారెస్ట్ అధికారులు శుక్రవారం ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్లు ఆపగా కొందరు పక్కదారి వెంబటి తప్పించుకున్నట్లు తెలిసింది. దీంతో మరికొన్ని ఇసుక ట్రాక్టర్లను అధికారులు వెంబడించగా చంద్రుతండ సమీపంలో వారిపై కొందరు దురుసుగా ప్రవర్తించినట్లు అధికారులు తెలిపారు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో అక్రమంగా ఇసుక రవాణా చేసి కఠిన చర్యలు తీసుకుంటామని, అధికారులపై దాడికి యత్నిస్తే కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్

**ఇల్లందు, అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త :**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు పర్యటించారు. జెకె5 ఓసీ, నూతన జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. జెకె ఓసీ పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జియం వి.కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలన్నారు. అనంతరం నూతన జెకె కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాలను పరిశీలించి రివ్యూ నిర్వహించారు. నూతన ఓసికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి బొగ్గు రవాణా జరిగేలా చూడాలని ఏరియా జియంకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. కృష్ణ మోహన్ రావు, మేనేజర్ పూర్ణచందర్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సంత ఆలయంలో హుండీ లెక్కింపు

**కారేపల్లి, మార్చి28 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైకారేపల్లి గ్రామంలో గల సంత ఆవరణ నందు వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు ఆలయ ఆవరణలో చేపట్టారు. భద్రాచలం డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషయ్య సిబ్బందితో కలిసి హుండీ లెక్కించారు. ఆలయంలో శాశ్వతంగా ఏర్పాటుచేసిన ఒక హుండి తోపాటు ఇటీవల జరిగిన కార్యక్రమాలు నేపద్యంలో ఏర్పాటు చేసిన రెండు తాత్కాలిక హుండీలను లెక్కించగా 3,134 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గత సంవత్సరం జూన్ 19 వ తారీకు ఆలయంలో ఏర్పాటు చేసిన శాశ్వత హుండీ లెక్కించామని సంవత్సరం తర్వాత మరల లెక్కించడం జరిగిందన్నారు. గత ఏడాది ఆదాయం 13,649 రూపాయలు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మూడు మోహన్, గోపాల్ రావు, రంగయ్య, ఆలయ అర్చకులు సతీష్, గ్రామస్తులు పిల్లి వెంకటేశ్వర్లు, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## కాకటి గోపయ్య 17వ వర్ధంతి

**ఇల్లందు అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త:**




ఇందిరానగర్ శాఖ మాజీ సిపిఐ కార్యదర్శి కాకటి గోపయ్య 17వ వర్ధంతి వేడుకలను శుక్రవారం సిపిఐ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాకటి గోపయ్య స్తూపానికి పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ గోపయ్య చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఇందిరానగర్ లో మంచినీరు, సమస్య విద్యుత్, రేషన్ కార్డుల కొరకు అనేక పోరాటాలు చేసి పేదల పక్షాన నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకటి గోపయ్య భార్య కాకటి భద్రమ్మ, కుమారులు ఎల్లెందర్, రమేష్, రమిత, మాజీ సర్పంచ్ పాయం లలిత, చింతల సరోజ, నట్టా విజయ, వీరారెడ్డి, అంజయ్య గౌడ్, ఈర్ల రవి, మారబోయిన గట్టయ్య, రమేష్, అఫ్జల్, వలి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు మంత్రిపదవి ఇవ్వాలి

**ఇల్లెందు అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని మాదిగ జెఏసి భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ లు కోరారు. శుక్రవారం 13వ వార్డు కొత్త కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణలో మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఎంపి స్థానాలలో మాదిగలకు చట్ట సభలలో అవకాశం కల్పించనందున మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని, హైదరాబాద్ లో ఎమ్మెల్సీ స్థానానికి ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమకారుడు, మాదిగ జాతి ఉద్యమకారుడు తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవికి అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా మాదిగ జేఏసీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలో మహిళ విభాగం లేదని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు బొప్పి భాగ్యలక్ష్మిని ఆ మహిళ అధ్యక్షురాలుగా తొలగించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు పట్టణ అధ్యక్షులు గుండేటి రాజలింగు, మండల గౌరవ అధ్యక్షులు ఇసుకల వెంకన్న, నాయకుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మావుళ్ళమ్మ అలంకరణలో చిలకలగండి అమ్మవారు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 28 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం పురస్కరించుకొని 2వ రోజైన శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. జాతర నేపథ్యంలో దేవస్థాన కమిటి పురోహితుల ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, చండి పారాయణం, చండీహోమం, అర్చనలు, నివేదన, నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. కాగా అమ్మవారు భక్తులకు శ్రీ మావుళ్ళమ్మ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయంలో వినతి

**దమ్మపేట, మార్చి 28 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో నిరసన కార య్రక్రమం నిర్వహించి తహాశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న డిఎలు, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, జిపిఎఫ్ టిఎస్‌జిఎల్‌ఐ పార్ట్ ఫైనల్ లోన్లు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నందున వెంటనే రిలీజ్ చేయాలని, జిపిఎఫ్ లోన్ ఎస్‌ఎల్ మంజూరి కాక మరుగైన వైద్యం కోసం డబ్బులు అందక ఇటీవల పాల్వంచ ఉపాధ్యాయులు పొదిలి సత్యనారాయణ శ్రీమతి అకాల మరణం చెందారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు పిఎస్ ఎస్‌వి ప్రసాద్, ఎ వెంకటేశ్వరావు, బండి శ్రీనివాస్‌రెడ్డి, బజ్జూరి వెంకటేశ్వరరావు, బాబూరావ, రమణాచారి, మోహన్, నాగా చారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో ముస్లిం సోదరుల నిరసన



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి28 :**

మణుగూరు మండలంలోని అన్నిమస్జీదుల్లో శుక్రవారం జోహార్ నమాజ్ అనంతరం ముస్లింసోదరులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు పిలుపుమేరకు వక్ఫ్ భూములను ధ్వంసం చేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీచేసిన సివిల్ కోడ్ 2024ప్రకటనను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ.యూసఫ్‌షరీఫ్, ప్రెసిడెంట్ మహ్మద్ ఇస్మాయిల్, సెక్రెటరీ సిరాజ్, గౌరవ అధ్యక్షులు ముస్తఫా, నూరుద్దీన్, యాకూబ్, జర్నీ, రషీద్, హబీబ్, అమీనుద్ధీన్, రహీం, జమీల్ అహ్మద్, ఊమర్‌సాహెబ్, బాబూమియా, మహబూబ్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

**దమ్మపేట, మార్చి 28 ప్రభాతవార్త:**

మండలంలోని మల్లారం కాలనీలో వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్, ప్రగతిశీల మహిళ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన నిరసనలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మంజూరి అయిన వాటిని కూడా ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం నెరవేర్చలేక పోతుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. మల్లారం కాలనీలో మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15నెలలు అవుతున్నా పట్టించుకోవడం లేదని కనీసం మంజూరైన వాటిని కూడా పెడతారో లేదో అనే సందేహం కలుగుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కరెంట్ కటింగ్ ఉంటూనే ఉందని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు పెట్టమని మాయమాటలు చెప్పి, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కనీసం ప్రజలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే హామీలన్నీ అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంమలో గంగాధర నాగమణి, సుజాత,ఝాన్సీ, భారతి, నాగమణి, నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఏకులపోతమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా దొడ్డ నరేష్

**దమ్మపేట, మార్చి 28 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఏకుల పోతమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్‌గా దొడ్డ నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయనను చైర్మన్‌గా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషిచేస్తానని, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తానని అన్నారు. చైర్మన్‌గా ఎన్నుకోవడం పట్ల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆలయ హుండీపాట నిర్వహించగా చైర్మన్‌గా ఎన్నికైన దొడ్డ నరేష్ రూ.3,16,116లకు పాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్/దమ్మపేట, మార్చి 28 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలంగాణ సెక్రటిరియేట్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సిఎంను కలుసుకున్న జారె అశ్వారావుపేట నియోజకవర్గంలో శాంతిభద్రతలు మెరుగుపర్చడం కోసం ఐదు మండలాలను కలిపి నియోజకవర్గ పరిధిలో డిఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న దమ్మపేట,అశ్వారావుపేల మండలాల సిఐ కార్యాలయం కొనసాగించాలని అన్నారు. అదే విధంగా నూతనంగా చంద్రుగొండ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాల పరిధిలో సిఐ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు.






## రేషన్‌కార్డులు లేకపోయినా పేదలకు పథకాలు వర్తింపజేయాలి

### - టిడిపి నాయకులు ఎండి వలీపాషా, కట్టం ఎర్రప్పలు డిమాండ్

**దమ్మపేట, మార్చి 28 ప్రభాతవార్త:**



రేషన్‌కార్డు లేకపోయినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు వర్తింపజేయాలని దమ్మపేట సొసైటీ అధ్యక్షులు కట్టం ఎర్రప్ప, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీపాషా డిమాండ్ చేశారు. శుక్రవారం ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చార రేషన్‌కార్డు మంజూరు చేయడం ప్రక్రియను వేగవంతం చేసినా ప్రజాపాలనలో అనేక సమస్యలపై దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం, పథకాల అమలుకు రేషన్‌కార్డు తప్పనిసరి చేయడంతో రేషన్ కార్డు లేని వారు సంక్షేమ పథకాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకానికి అర్హత ఉన్న పేదలకు, నిరుద్యోగులకు ఇండ్లు లేని వారికి స్థలం లేని వారికి రేషన్‌కార్డు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున రేషన్‌కార్డు లేని వారికి కూడా ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాలు వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా లక్కినేని

**అశ్వారావుపేట రూరల్, మార్చి 28 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట పట్టణానికి చెందిన లక్కినేని నరేంద్రబాబు దమ్మపేట బార్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరీగా 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లక్కినేని ఎన్నిక పట్ల న్యాయవాదులు, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, అశ్వారావుపేట, దమ్మపేట మండలాల రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్కినేని మాట్లాడుతూ తనపై ఉంచిన ఈ బాధ్యతకు న్యాయం చేస్తూ న్యాయవాదుల సంక్షేమానికి తోడ్పడతానని అన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**అశ్వారావుపేట రూరల్, మార్చి 28 ప్రభాతవార్త:**

నేడు అనగా శనివారం జరుగు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు కోరారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఉదయం 10గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని కావున టిడిపి మండల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ముస్తాబైన కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయం

**- నేటి నుండి ఉగాది జాతర మహోత్సవం**

**- ప్రారంభించనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

**కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :**





కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ దేవాలయం ముస్తాబైంది. విద్యుత్ దీపాలతో విరజిల్లుతుంది. శనివారం నుండి 31వ,తేదీ వరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది జాతర మహోత్సవం నిర్వహించనున్నారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి జాతర మహోత్సవమును ప్రారంభిస్తారని దేవాదాయ శాఖ కార్యనిర్వాణాధికారి న ల్లమోతు శేషయ్య శుక్రవారం తెలిపారు. 29న మంగళ తోరణములు, విగ్నేశ్వరపూ జ, మండపారాధన, కుంకుమ పూజ, 30 న అమ్మవారికి అభిషేకములు, వాహన పూజలు, విగ్నేశ్వర పూజ, కుంకుమ పూజ, 31న అమ్మవారికి ప్రత్యేక పూజలు, క లశం ఉద్వాసన, తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తులు, గ్రామస్తులు అధి క సంఖ్యలో పాల్గొని జాతర మహోత్సవం ను విజయవంతం చేయాలని కోరారు. మహోత్సవం ను పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు ఈవో శేషయ్య, జూనియర్ అసిస్టెంట్ బి.వరప్ర సాద్ తెలిపారు.

# కొత్త రైతులకు సభ్యత్వం ఇచ్చి రుణాలను మంజూరు చేస్తాం

**- కామేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో 4 రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

**- మహా జన సభలో తీర్మానం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్**

**కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :**



రైతుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్ అన్నారు.కామేపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నాలుగు రబీ వరి ధాన్యం కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చే యాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని శుక్రవారం సొసైటీ ఆవరణ లో నిర్వహించిన మహాజన సభలో తీర్మానించారు.కామే పల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చ కాయల వీరభద్రం యాదవ్ అధ్యక్షతన జరిగిన జన సభ లో పలు అంశాలను చర్చించారు.1అక్టోబర్ 2024 నుండి ఇప్పుడు వరకు సొసైటీలో ఎరువులు, విత్తనాలు ఇతర ఆదాయ, ఖర్చు వివరాలను సొసైటీ సీఈవో గాదె నాగయ్య సభలో చదివి వినిపించారు. దీనికి సభ ఆమోదం తెలిపింది.ఇటీవల కాలంలో సొసైటీలో సభ్యత్వం ఉండి చనిపోయిన వారి వారసులకు సభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించారు. ఇటీవల మరణించిన రైతు కుటుంబానికి రూ.50వేల చెక్కును అందజేశారు. రైతులకు ఏ అవసరం ఉన్న సొసైటీని సంప్రదించాలని కోరారు.కొత్త రైతులకు సభ్యత్వం ఇచ్చి వారికి కూడా రుణాలు మంజూరు చేస్తామని సొసైటీ చైర్మన్ వీరభద్రం సభలో ప్రకటించారు.ఈ సభలో ఎస్ డి ఎల్ సి ఓ కె.శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు దేవండ్ల యాదగిరి, హెచ్ లక్ష్మి, డి.వెంకట నరసమ్మ,టీ.వీరయ్య,బట్టు పెంట్యా, జైత్రారాం, సొసైటీ సిబ్బంది గాదె సత్యనారాయణ, ఎం. సత్యనారాయణ, ఎన్నమాల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# పొన్నెకలు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి

**- మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలన**

**- విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన మానిటరింగ్ అధికారి రవికుమార్**

**కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :**



జిల్లా అకడమిక్ మాని టరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ శుక్రవారం కామేప ల్లి మండలం పొన్నెకల్ మండ ల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల రికార్డులు,రిజిస్టర్ ల ను పరిశీలించడమే కాక వివిధ అంశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. 9వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఇప్పటి నుండే తగిన ప్రణాళికతో సిద్ధపడటం, నూటి కి నూరు శాతం మార్కులు సాధించడానికి అనుసరించవలసి న వ్యూహాలపై పలు సూచన లు, సలహాలు ఇచ్చారు. పబ్లిక్ పరీక్షలు రాసి వచ్చిన పదవ తరగతి విద్యార్థులు ఇప్పటి వరకు జరిగిన పబ్లిక్ పరీక్షలు ఎలా రాశారో వాకబుచేసి, జర గాల్సి న పరీక్షలు కూడా చక్క గా రాయాలని శుభాకాంక్షలు తె లి య ౦ జే శా ర ౦ . విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి రుచి చూచి సంతృప్తిని వ్యక్తం చేశా రు. పాఠశాల సిబ్బందితో స మావేశం ఏర్పాటు చేసి విద్యా సంవత్సరం త్వరలో ముగి యనున్నందున పాఠశాల స్థాయిలో తప్పనిసరిగా పూర్తి చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశా లల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది,కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు

**కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :**




కామేపల్లిమండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయం లో హుండీలను శుక్రవారం లెక్కించారు. ఖమ్మం దేవాదాయ ధర్మాదా య శాఖకు చెందిన పరిశీలకులు ఈ.వెంకటేశ్వర్లు పర్యవేక్ష ణ లో కార్యనిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య సమక్షం లో లెక్కించగా రూ.26,697 రావడం జరిగింది.ఈ కార్యక్ర మంలో అర్చకులు బాచిమంచి పుల్లయ్య శర్మ, జూనియర్ అసి స్టెంట్ బి.వర ప్రసాద్, భక్తులు తోటకూరి శ్రీనివాసరావు, రా యల వెంకన్న, గుడవర్తి చైతన్య, తోటకూరి సత్యమయ్య తదితరులు పాల్గొన్నారు.





**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# కోట మైసమ్మ అమ్మవారి పవిత్ర బ్రహ్మోత్సవాలు

***కారేపల్లి 28 ప్రభాతవార్త:***



సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయపల్లిలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో పవిత్ర బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు జరగనున్నాయని పరస ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు ఈవో వేణుగోపాలచార్యులు తెలిపారు. కోట మైసమ్మ దేవాలయం వద్ద ఈ వారం కోట మైసమ్మ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ బుధవారం నుండి ఏప్రిల్ రెండవ తేదీ 2వ తేదీ వరకు మూడు రోజులపాటు కోటమైసమ్మ అమ్మవారి ఆలయములో పవిత్ర బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు.31వ తేదీ సోమవారంమంగళవాయిద్యములు, మంగళ తోరణములు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్యప్రాశన, రక్షాబంధనం, దీక్షాధారణ, అఖండ దీపస్థాపనము, మంటప ఆరాధనలు, తత్పూజలువేదపారాయణము, సూర్యనమస్కారములు, పీఠపూజలు, అగ్నిప్రతిష్ఠ, ఆవాహిత దేవతా హోమములు, లక్ష్మీగణపతి హోమం, ఖిఖి అమృత మహా మృతుంజయ పాశుపతి హోమముఖిఖి, నీరాజన మంత్రపుష్పములు, దర్బారు సేవ, నక్షత్ర హారతులు, తీర్థప్రసాద వినియోగం ఉంటుందన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీనప్రాతఃకాల మంటప పూజలు, పారాయణలు, అమ్మవారికి నవకలశ స్థాపనము, భ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము",అమ్మవారికి జలబిందెల అభిషేకము, మహిళలచే సాముహిక కుంకుమార్చన తీర్థప్రసాద వినియోగం వేదపారాయణ, మహావిద్యా పారాయణ, పవిత్రాంగ హోమములు నిర్వహించబడతాయన్నారు., ఏప్రిల్ రెండవ తేదీన మంటప పూజలు, హోమములు, సూక్త మూర్తి పవిత్ర హోమములు, జయాధిహోమము, మహాపూర్ణాహుతి, పవిత్రారోపణము, అవబృథ కలశ మార్జనములు, ఆశీర్వచనము, ముగుస్తాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలుకొత్తగూడెం వాస్తవ్యులు కృష్ణయజుర్వేద పండితులు బహ్మశ్రీ కొడమంచిలి ఫణికుమార్ శర్మ బృందముచే జరుగుతాయన్నారుభక్తులు ఈ మూడు రోజులపాటు జరిగే ప్రతీ కార్యక్రమములో పాల్గొని, అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి ,ధన,ద్రవ్య,వస్తు,శక్తి రూపేణ సంపూర్ణ సహకారమునందించి అమ్మవారి కృపను పొంది తరించాలని ఆయన కోరారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో అన్నదాన కార్యక్రమాన్ని సింగరేణి మర్చంట్ అసోసియేషన్ ఇల్లందు ప్రముఖ సామాజికవేత్త కాకతీయ స్కూల్ ఇల్లందు సామాజికవేత్త జక్కుల కోటేశ్వరరావు కడివెండి వేణుగోపాల గుప్తా మార్గదర్శి విద్యాసంస్థలు సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కొత్తలంక కైలాస శర్మ, ఆలయ సిబ్బంది పగడాల మోహన కృష్ణ పర్స సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే అస్థిత్వం సాధ్యం: జిల్లా కలెక్టర్

**విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి**
**టీచర్లు, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలి**
**జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవ వేడుకలలో కలెక్టర్**

*కూసుమంచి, మార్చి 28 (ప్రభాతవార్త) :* విద్యతోనే మనకు అస్థిత్వం లభిస్తుందని, మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అందరికీ విద్య అందించేందుకు మన దేశంలో సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, గతంలో రాజుల కొడుకులకు, ప్రముఖులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉండేదని తెలిపారు. చదువు లేకపోతే మన అస్థిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950 నుండి అందరికీ సమానంగా చదువు దక్కాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఆలోచన చేపట్టిందని అన్నారు. మన జీవన ప్రమాణాలు పెంచుకునేందుకు విద్య తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం మనం బాగా చదువుకుంటే భవిష్యత్తులో మన అమ్మా, నాన్నలను బాగా చూసుకోవచ్చని అన్నారు. గతంలో తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదువుకునే అవకాశం లభించలేదని, ప్రస్తుతం మనకు





నవోదయ పాఠశాల వంటి అద్భుతమైన చోట చదువుకునే అవకాశం వచ్చిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు వారి అమ్మా నాన్నలకు, టీచర్లకు అత్యధికంగా గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మనకు విద్యాబుద్ధులు అందించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ టీచర్లు బోధిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులకు ఆరోగ్యం బాగా లేకపోయినా పిల్లల కోసం పని చేస్తారని, మనం ఏం చేసినా వారి రుణం తీర్చు కోలేమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా పుస్తకాలు చదివే అలవాటు అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు ఒక గంట సమయం పుస్తకాలు చదివేందుకు కేటాయించాలని, పరీక్షల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలని కలెక్టర్ తెలిపారు. ఫోన్లతో గడిపే సమయాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని, సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. మనం రెగ్యులర్ గా చదవడం అలవర్చు కుంటే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన ఏర్పడుతుందని అన్నారు. కఠినమైన ప్రవేశ పరీక్షకు ఉత్తీర్ణత సాధించి నవోదయ విద్యాలయాల్లో సీటు సాధించారని అన్నారు. మనకు లభించిన అవకాశం ద్వారా మరో నలుగురికి ఎలా సహాయపడాలి అనే ఆలోచన చేయాలని, ఇతరులను ఎప్పుడు చిన్నచూపు చూడవద్దని కలెక్టర్ తెలిపారు. జీవితంలో మన లక్ష్యాలను సాధించిన తర్వాత సమాజంలో మరో నలుగురు అభివృద్ధి చెందేందుకు మనమంతా సహకారం అందించాలని, ఇతరులకు సహాయం చేయడంలో వచ్చే సంతృప్తి మనం ఎంత ఎత్తుకు ఎదిగిన దక్కదని కలెక్టర్ తెలిపారు. మనం జీవితం ఎలా గడిపాం అనే దానిపై చరిత్రలో మనకు స్థానం లభిస్తుందని అన్నారు. పాఠశాలలో స్నేహితులు ఒకరికి మరొకరు చదువులో సహాయం చేసుకోవాలని, ఒకరు బలహీనంగా ఉన్న పాఠ్యాంశాలను మరొకరు బోధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి దేశానికి గొప్ప పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, పేరెంట్ టీచర్స్ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడిని విగ్రహ రూపంలో చూడటం కోసమే తమ తపన

**ప్రారంభోత్సవానికి**
**రాజకీయాలకతీతంగా తరలిరండి**

*తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త* రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడిగా నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేసిన దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా ప్రారంభించడం కోసం శనివారం బిల్లుపాడు వస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు నాయకులకు ఘనంగా స్వాగతం పలికి జక్కంపూడికి నిజమైన నివాళులర్పించడం కోసం మండల ప్రజలు రాజకీయాలకతీతంగా కదలి రావాలని పలువురు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా హంగు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ మంత్రి తుమ్మలతో కలిసి మెలిసి మండల అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించి ప్రజల నుండి దూరమైన జక్కంపూడి కృష్ణమూర్తికి మండల ప్రజలు నివాళుల ర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. తొమ్మిది నెలల క్రితం అనారోగ్యంతో





మృతిచెందిన జక్కంపూడిని విగ్రహ రూపంలో నిరంతరం చూడాలని తపనతో గ్రామస్తులు తమ వద్దకు వచ్చి విగ్రహం ఏర్పాటు చేస్తామని కోరిన నేపథ్యంలో తాము కూడా ప్రజల కోరికను ఆమోదించాల్సి వచ్చిందని తన తండ్రి తమ కుటుంబం కంటే ప్రజలతోనే ఎక్కువ గడిపారని గుర్తు చేశారు. జక్కంపూడి తన రాజకీయ జీవితంలో ఏనాడూ అవినీతికి తావు లేకుండా సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు తల్లాడ మండలాన్ని అన్ని రంగాల్లో మంత్రి తుమ్మల సహకారంతో అభివృద్ధి చేశారని, ఆయన లేని లోటు ప్రస్తుతం స్పష్టంగా కొట్టొచ్చినట్లు కనబడుతుందని గుర్తు చేశారు. శనివారం మంత్రికి పినపాక నుండి ద్విచక్ర వాహనాలు, కార్లతో స్వాగతం పలకడం కోసం ప్రతి గ్రామం నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తుమ్మలకు స్వాగతం, జక్కంపూడికి వీడ్కోలు పలికే కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. విగ్రహం సమీపంలో పర్యాటకంగా ఆకర్షించే విధంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, దుండేటి వీరారెడ్డి, జక్కంపూడి తనయులు జక్కంపూడి కిషోర్, జక్కంపూడి రాము, సోదరుడు జక్కంపూడి చంద్రశేఖర్, దిరిశాల వెంకట్రామయ్య, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దేవేల బాబు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, సామినేని రామప్పారావు, కొమ్మినేని ప్రభాకరరావు, పోట్రు దర్గయ్య, ఎల్లంకి వెంకటయ్య, అనుమోలు బుద్ధిసాగర్, గణేశుల రవి పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మిషన్ భగీరథ ఎస్ ఇ

*ఖమ్మం మార్చి28, ప్రభాత వార్త:*



శుక్రవారం మిషన్ భగీరథ ఎస్ఇ గా బాధ్యతలు స్వీకరించిన జి. శేఖర్ రెడ్డి, మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ని కలెక్టర్ ఛాంబర్ లో కలిసి పూలమొక్క అందించారు.

## విరిగిన చెట్లను తొలగింపు

*ఖమ్మం కార్పొరేషన్ మార్చి 28 ప్రభాత వార్త*

వైరా రోడ్డులో పాత కలెక్టరేట్ భవనం ముందు చెట్టు ఒరిగి కొమ్మలు విరిగి రోడ్డుకు అడంగా ఫుట్‌పాత్‌పై పడడంతో, వాహనాల రాకపోకలకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలిగింది.సమాచారం అందుకున్న వెంటనే డిఆర్ఎఫ్ (డ్రిజ్జిజి జ్లిజిజి న్లిజి) సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని చెట్టు కొమ్మలను తొలగించి రోడ్డు మరియు ఫుట్‌పాత్‌ను పరిశుభ్రం చేశారు.పౌరుల సౌకర్యం కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్న డిఆర్ఎఫ్ సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నాము. నగర ప్రజలు ఇటువంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఖమ్మం నగర పాలక సంస్థకు వెంటనే సమాచారం అందించగలరు.

## ఘనంగా ఇఫ్తార్ విందు



*కూసుమంచి, మార్చి 28 (ప్రభాతవార్త) :*

ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పురస్కరించుకుని శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని, ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ముస్లింసోదరులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కరుణ శ్రీ, ఎస్సై నాగరాజు, ఎంపీడీవో, ఎంపీవో, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హఫీజుద్దీన్, రంజాన్ అలీ, అహ్మద్ అలీ, సయ్యద్, కరీం, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

*ఖమ్మం, మార్చి 28, ప్రభాత వార్త :*



ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత ఎస్సీ నిరుద్యోగ యువత జ్ఞ్జిః//[illegible] వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు పూరించిన దరఖాస్తు ఫారంను డౌన్లోడ్ చేసుకుని హార్డ్ కాపీని అవసరమైన పత్రాలను జతపరిచి గ్రామీణ ప్రాంతాల వారు మండల ప్రజా పాలన సేవా కేంద్రంలో, పట్టణ ప్రాంతాలలోని అభ్యర్థులు మున్సిపల్ కమీషనర్ /జోనల్ కమీషనర్ కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయం నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముస్లిం మత పెద్దలకు సన్మానం



*తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త*

రంజాన్ మాసం సందర్భంగా తరాబీ పూర్తైన నేపథ్యంలో శుక్రవారం ముస్లిం మత పెద్దలను, ఖురాన్‌ను పఠనం చేసిన వారిని ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు అనాత్ మౌలానా, ముజీద్ మౌలిసాబ్‌లను శాలువాలు, పూలమాలలతో సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఈసుబ్, సదర్ షేక్ మస్తాన్, నాయబ్ సదర్ షేక్ మెహరాజ్, అక్బర్, మున్నా, నిజాం, బడే మియా, జాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామపంచాయతీ కాంప్లెక్స్ వేలం

*తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త*

తల్లాడ గ్రామపంచాయితీ షాపింగ్ కాంప్లెక్స్ వేలం శనివారం పంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి ఎస్‌యుఎంవి కృష్ణారావు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ. 30 వేలు డిపాజిట్ చెల్లించి, వేలంలో పాల్గొనాలని కోరారు.